66)మలహరి

ప॥ కంచూగాదు పెంచూగాదు కడుబెలుచు మనసు। యెంచరాదు పంచరాదు యెట్టిదో యీామనసు॥

చ॥ పట్టబసలేదు చూడ బయలుగా దీమనసు।నెట్టన బారుచునుండు నీరుగా దీమనసు।
చుట్టి చుట్టి పాయకుండు జుటమూగా దీమనసు। యెట్టనెదుటనే వుండు నేటిదో యీామనసు॥

చ॥ రుచులెల్లా గానుపించు రూపు లేదు మనసు। పచరించు నాసలెల్లా బసిడిగా దీమనసు।
యెచటా గరగదు రాయీాగాదు మనసు। యిచటా నచటా దానే యేటిదో యీామనసు॥

చ॥ తప్పక నాలో నుండు దైవము గాదు మనసు। కప్పి మూటగట్టరాదు గాలీ గాదు మనసు।
చెప్పరానిమహిమలశ్రీవేంకటేశు దలచి। యిప్పుడిన్నిటా గెలిచె నేటిదో యీామనసు॥